# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, అక్టోబర్ 20 : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన బోయస్వామి మార్చి 22న చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని మృతి చెందాడు. మృతుడికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో ఎమ్మెల్యే మంజూరైన రూ.2లక్షల చెక్కును శుక్రవారం పట్టణంలో మృతుడి భార్య శ్యామలమ్మకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు చనిపోతే ఆకుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అదేగ్రామానికి చెందిన అనూష మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, మాజీ విండో డైరెక్టర్ రాజేష్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్‌నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో బాధిత కుటుంబసభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు



జటప్రోల్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న డీఎస్పీ సత్యనారాయణ

పెంట్లవెల్లి, అక్టోబర్ 20 : కేంద్ర ఎన్నికల సంఘం విధించిన కోడ్‌ను ఎవరైన ఉల్లంగిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ సత్యనారాయణ అన్నారు. జటప్రోల్ గ్రామ సమీపంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ నింబంధనలను ప్రతిఒక్కరూ తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున్న వాహనదారులు, ప్రయాణికులు శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు. ప్రజలు తమ అవసరాల కోసం నగదు తీసుకెళ్లే సమయంలో రూ.50వేలు మించితే వీటికి సరైన ఆధారాలు చూపించాలన్నారు. లేకుంటే డబ్బులను సీజ్ చేస్తామన్నారు. తనిఖీల్లో సీఐ యాలాద్రి, ఎస్సై బండారి సురేశ్ తదితరులు ఉన్నారు.

## నేడు ఉపాధిహామీ పథకం సోషల్ అడిట్

వీపనగండ్ల, అక్టోబర్ 20 : మండలంలో వారం రోజుల నుంచి నిర్వహించిన ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్ అంశాలను ఎన్నికల నోటిఫికేషన్ నిబంధనల మేరకు నేడు ఉదయం 10 గంటల నుంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించన్నుట్లు ఎంపీడీవో కతలప్ప గురువారం ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు హాజరై సమయపాలన పాటించాలని ఆయన కోరారు.

## మున్సిపల్ సిబ్బందికి పౌష్టికాహారం పంపిణీ

కొల్లాపూర్, అక్టోబర్ 20 : పట్టణంలోని 130మంది మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు అన్నపూర్ణ ట్రస్ట్ ఇన్‌చార్జి అర్జున్‌గౌడ్, కమిషనర్ రాజయ్య శుక్రవారం రాగిపౌడర్‌ను పంపిణీ చేశారు. సద్దురు శ్రీ ముధుసూదన్ సాయి వ్యవస్థాపకుడు అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌడర్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, మన్నెం, నాగరాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పాన్‌గల్, అక్టోబర్ 20 : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి హరిత, ఏఎన్ఎం శ్రీలక్ష్మి కోరారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కేతేపల్లిలో వారు సిబ్బందితో కలిసి గ్రామంలోని పలువీధులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో మురుగు కాల్వలు, డ్రైనేజీలతోపాటు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా లేకుంటే కీటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగీ వ్యాధుల బారినపడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు కవిత, సంధ్య పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెంట్లవెల్లి,అక్టోబర్20 ః మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలతో పాటు, వివిధ గ్రామాల్లో 20 పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ కూమార్‌దీపక్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, అదేవిధంగా విద్యుత్ దీపాలతో పాటు ఫ్యాన్ సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ మహ్మద్ జమీల్, ఎంపీడివో రామయ్య, ఎంపీవో భరత్,ఎస్సై బండారి సురేశ్ తదితరులు ఉన్నారు.

### ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన

పాన్‌గల్, అక్టోబర్ 20 : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని నిజామాబాద్, కేతేపల్లి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు పాటిస్తూ రాజకీయాలకు తావులేకుండా అధికారులకు అందుబాటులో ఉండి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్‌నాయక్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువులమ్మ తల్లిగా.. దుర్గామాత



కొల్లాపూర్ వాసవీ ఆలయంలో సరస్వతీదేవీగా

కొల్లాపూర్, అక్టోబర్ 20 : దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సరస్వతీదేవీగా అలంకరణలో దుర్గామాత భక్తులు పూజలు చేశారు. .పట్టణంలోని వరిదేల శమీ వృక్ష ఆధ్వర్యంలో సరస్వతీదేవీ ప్రతిమ వద్ద చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అర్చకులచేత శ్రీకారం చుట్టారు. అలాగే పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వర ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సరస్వతీదేవీగా అలంకరణలో దుర్గామాత పూజల ఆనంతరం భక్తులు మంగళవాయిద్యాలతో కలశాలతో ఊరేగింపు చేశారు.

### నేడు బతుకమ్మ ఊరేగింపు

వీపనగండ్ల, అక్టోబర్ 20 : మండల కేంద్రంలోని బీసీ కాలనీ నుంచి బస్టాండ్ వరకు నేడు సాయంత్రం నిర్వహించనున్న బతుకమ్మ ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ మౌలానాబీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దసరా పండుగను పురస్కరించుకొని ప్రతిఏడాది బతుకమ్మ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా బీసీ కాలనీ నుంచి బతుకమ్మ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం నిమజ్జనం చేస్తారన్నారు. కాలనీలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



వీపనగండ్లలో సరస్వతీదేవీగా

చిన్నంబావి గడ్డబస్వాపూర్‌లో..

కొల్లాపూర్‌లో కలశాలతో ఊరేగింపులో భక్తులు

### సరస్వతీదేవీగా పూజలందుకున్న దుర్గామాత

వీపనగండ్ల, అక్టోబర్ 20 : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండపాల్లో దుర్గామాత సరస్వతీదేవీగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే పూజలు చేశారు. పిల్లలకు విద్యారంగంలో ప్రావీణ్యం ఉంటే భవిష్యత్‌లో ఏ రంగంలోనైనా రాణిస్తారని అర్చకులు వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు గోపి, రాజేశ్ పాల్గొన్నారు.

### చిన్నంబావిలో..

చిన్నంబావి, అక్టోబర్ 20 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆలయాలు, మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవీగా అలంకరించారు. మండలంలోని గడ్డబస్వాపూర్‌లో సరస్వతీదేవీగా పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మండపాల నిరన్వాహకులు, భక్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు

కోడేరు, అక్టోబర్ 20 : డంపు చేసిన ప్రదేశం నుంచి ఇతర ప్రాంతాలకు టిప్పర్లతో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గ్రామస్థులు అడ్డుకొని పోలీసులకు పట్టించిన ఘటన మండలంలోని నాగులపల్లిలో శుక్రవారం చోటు చేసుకున్నది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉ న్నాయి.. మండలంలోని నాగులపల్లి వాగు నుంచి అదే గ్రామానికి చెందిన నారాయణరెడ్డి కొంతకాలంగా టిప్పర్లతోమట్టితో పాటు ఇసుకను గ్రామ సమీపంలోని డంప్‌చేసి ఇతర ప్రాంతాలకు ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నా డు. శుక్రవారం 5 టిప్పర్లతో ఇసుకను తరలిస్తుండగా గ్రామస్థులువెళ్లి అడ్డగించారు. అనుమతులు లేకుండానే ఇసుకను ఎక్కడికి తరలిస్తున్నారని నిలదీశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి వచ్చి టిప్పర్లను ఠాణాకు తరలించారు. యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాగునీటిని విడుదల చేయాలని వినతి

పాన్‌గల్,అక్టోబర్20;ప్యాకేజీ-29 ద్వారా ఎంజేఆర్6, డిస్ట్రిబ్యూటర్-8 కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య శుక్రవారం ఇరిగేషన్ ఛీప్ ఎగ్జిక్యూటివ్ పార్థసారధికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత సమయంలో ప్యాకేజీ-29కింద కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తే పాన్‌గల్, కోడేరు, గోపాల్‌పేట మండల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. లేనిచో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బాలకబుష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.